నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 13 అక్టోబర్ 2023 www.navatelangana.com

నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

బాలానగర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 18న జడ్చర్ల గడ్డకు విచ్చేస్తున్న సందర్భంగ శుక్రవారం మధ్యాహ్నం 1:00 గంటలకు పెద్దయిపల్లి చౌరస్తా వద్ద మండల పార్టీ సమావేశం ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు , జడ్చర్ల శాసనసభ్యులు డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి విచ్చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతీ గ్రామం నుంచి 20మంది కార్యకర్తలతో ఈ సమావేశంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు , మండల కమిటీ నాయకులు ,సర్పం చులు, ఎంపీ టీసీలు , మండలానికి సంబంధించిన బీసీ ,ఎస్సీ ,ఎస్టీ , మైనార్టీ , మహిళా ,కార్మిక ,రైతు , అనుబంధ కమిటీల నాయకులు సింగిల్ విండో ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, గ్రామ రైతు విభాగం నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు , గ్రామ పార్టీ అనుబంధ సమితి నాయకులు, మండల యువజన, విద్యార్థి విభాగం కమిటీ నాయకులు, అందరూ తప్పకుండా పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ ప్రాంగణంలో భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు 12.00గంటలకు సభ ప్రాంగణం దగ్గరకి చేరుకొని భోజనం చేసుకొని అనంతరం ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



రాజాపూర్ : మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా నుంచి అనగా జోగులాంబ గద్వాల , మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల నుంచి జిల్లా స్థాయి పోటీ లు నిర్వహించిన ఎడల ఎంపిక చేయబడిన టీం లను రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది , ఆయా జిల్లాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయం కొరవడి..
సమరానికి ..!

- కాంగ్రెస్‌కు రెబల్స్‌తో తలనొప్పులు
- కాంగ్రెస్‌లో బీసీ అభ్యర్థులు లేరా
- కాంగ్రెస్ శ్రేణుల తీరుతో బీఆర్ఎస్‌కు లాభామా
- ఎమ్మెల్సీ, రాజ్యసభ సీటు ఇస్తామంటున్న అధిష్టానం
- తగ్గేదే లేదంటున్న నాయకులు
- ప్రజల్లో ఉన్న వారినే చూసి ఖరారు చేయాలి
- దూసుకుపోతున్న బీఆర్ఎస్





నవతెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీని ఢీకొని అధికారంలోకి వస్తామంటున్న కాంగ్రెస్‌కు ఆదిలోనే అడ్డంకులు వస్తున్నాయి. తెలంగాణలో కొన్ని ప్రైవేటు సర్వే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రతరమైంది. చాల నియోజకవర్గాల్లో సమన్వయం కొరవడి సమరానికి సిద్ధం అవుతున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అందోళన మొ దలైంది. పాలమూరు జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావించినా..ఫలితాలు తారుమారయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ లో సినియర్లు జూనియర్లు అంటూ... ఎవ్వరి కుంపటి వారే పెట్టుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులకు తీవ్ర తలనొప్పి ఏర్పడింది. టికెట్ల కోసం చివరివరకు వేచి చూసే ధోరణితో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. టికెట్ రాకుంటే రెబల్‌గా పోటీ చేసి తమ సత్తా చాటుతామని హెచ్చరిస్తున్నారు. అధిష్టానం పిలిచి ఎమ్మెల్సీ, లేక రాజ్య సభ ఇస్తామని బుజ్జగిస్తున్నారు. అయినా వెనక్కి తగ్గడం లేదు. టికెట్ల కోసం సామ,బేద దాన , దండోపాయాలను ప్రదర్శిస్తున్నారు. అయితే బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికే ప్రచారంలో దూసుకెల్తోంది. ఓటర్లను తమ వైపు తిప్పుకోవడంలో అస్త్ర శస్త్రాలను ప్రయోగిస్తున్నారు. నాగర్‌కర్నూల్ నుంచి మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి గత కొంత కాలంగా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేశారు. ఆయన గతంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో మంచి రాజకీయ చతురత కల్గిన నాయకుడిగా పేరుంది. ఇతనికి వయసు మల్లిందన్న కారణంతో ఎమ్మెల్యే చూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేష్‌రెడ్డివైపు అధిష్టానం మొగ్గుచూపుతుందనే ప్రచారం జరుగుతోంది. దీంతో నాగం వర్గీయులు అగ్గిలం మీద గుగ్గిలం అవుతు న్నారు. రెండు రోజుల క్రితం టికెట్ కోసం నాగం వర్గీయులు గాందీభవన్ చేరి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని నిలదీశారు. టికెట్ రాకుంటే రెబల్‌గానైనా పోటీ చేసే ఆవకా శాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అధిష్టానం మాత్రం ఇటీవల బీఆర్ఎస్ నుంచి వచ్చి పార్టీలో చేరిన కసిరెడ్డి నారాయ ణరెడ్డి వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే సుంకిరెడ్డి మాత్రం మండల పరిధిలోని తమ అనుచరులు ఓటర్లు, శ్రేయోభిలాషులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. టికెట్ రాకుంటే స్వతంత్ర్య అభ్యర్థిగా నైనా పోటీ చేయాలని ఒత్తిడీ తెస్తున్నట్లు సమాచారం. కొల్లాపూర్ నుంచి పోటీ చేయనున్న జూపల్లి కృష్ణారావు, జగదీశ్వర్‌రావులు పోటీ పడుతున్నారు. అధిష్టనం మాత్రం జూపల్లికే టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో జగదీశ్వర్‌రావు స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగే అవకాశాలు ఉన్నాయి. ఇక వనపర్తిలో మేఘారెడ్డి, చిన్నారెడ్డి, మహబూబ్‌నగర్‌లో యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్‌ముధిరాజ్, ఎన్‌పీ వెంకటేష్‌లు పోటీ పడుతున్నారు. ఎవరికి టికెట్ వచ్చిన మిగితా వారు బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇక దేవరకద్రలో మేఘారెడ్డి, ప్రతాప్‌కుమార్‌గౌడ్, మక్తల్‌లో కొత్తకోట సిద్ధార్థరెడ్డి, వాకిట శ్రీహరి, నారాయణపేటలో ఎర్రశేఖర్, శివకుమార్‌రెడ్డి, గద్వాలలో పటేల్ ప్రభాకర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యలు పోటీ పడుతున్నారు.అవ కాశం రాని వారు రెబల్‌గా బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి.

బీసీలను మరిచిన పార్టీలు

జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీలను విస్మరించారు. సగం జనాభా ఉన్న బీసీలకు 7 సీట్లు రావాల్సి ఉంది. అయితే బీఆర్ఎస్ మాత్రం కేవలం మూడు సీట్లను మాత్రమే బీసీలకు ఇచ్చింది. కాంగ్రెస్ కెటాయింపులో ఎలా వ్యవహరిస్తోందో వేచి చూడాల్సిందే.

ఆర్థరైటిస్‌పై అవగాహన కల్పించాలి : మంత్రి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గతంలో 50,60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35-40 ఏళ్లలోనే చూస్తున్నామని... ఆరోగ్యకరమైన జీవన విధానంతో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డా. వీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమస్యను ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోకపోతే ముస్ముందు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఆపరేటివ్ ఆర్థోప్లాస్టీ కోర్స్, లైవ్ సర్జరీస్ అండ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరై ప్రసంగించారు. మోకాళ్ల నొప్పులు రాకుండా తీసుకునాల్సిన జాగ్రత్తలపై వైద్యులు ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఎలాంటి ఆహారం, మందులు తీసుకోవాలో వివరించాలన్నారు. ఆర్థరైటిస్ పై ప్రజలకు ఎప్పటికప్పుడు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వైద్య రంగంలో మహబూబ్ నగర్ నెంబర్ వన్ అయ్యేలా చూసే బాధ్యత వైద్యులపై ఉందని తెలిపారు. అత్యాధునిక వైద్యానికి మనం కేరాఫ్ అడ్రస్ గా మారాలని పిలుపునిచ్చారు. ఎస్వీఎస్ లో వివిధ వైద్య అంశాలపై పరిశోధనలు జరగాలన్నారు. హైదరాబాద్ స్థాయిలో ఇక్కడే సూపర్ స్పెషాలిటీ వైద్యం లభించాలని, ఇక్కడికే దేశ విదేశాల నుంచి వైద్యులు వచ్చేలా చూడాలన్నారు. మహబూబ్ నగర్ ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చామని, వివిధ పరిశ్రమలు, సంస్థలు ఇక్కడికి తరలివచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. దివిటిపల్లి ఐటీ కం ఎనర్జీ పార్కులో ప్రఖ్యాత అమరరాజా లిథియం గిగా పరిశ్రమ ద్వారా 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. త్వరలో ఫుడ్ పార్క్ ద్వారా కూడా వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. 26వేల ఎకరాల్లో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ మన పట్టణానికి మణి హారంగా మారుతోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వీ ఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎండీ డా. కేజే రెడ్డి, వైస్ చైర్మన్ డా. వెంకట్ రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, డైరెక్టర్ రామ్ రెడ్డి, ఆర్థో హెచ్ఓడీ డా. ఆంజనేయులు ప్రిన్సిపల్ డా. జోషి, ప్రొఫెసర్ డా. జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్‌లో చక్రం తిప్పుతా..

- నేనేంటో చూపిస్తా : మాజీ మంత్రి నాగం
- ప్రతి మండలంలో ఆత్మీయ సమావేశాలు
- కాంగ్రెస్ కార్యకర్తలను ఐక్యం చేస్తా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్‌లో ఇక నుంచి చక్రం తిప్పుతానని మాజీ మంత్రి డా. నాగం జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా నాగం జనార్ధన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. నాగర్‌కర్నూల్‌లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి వ్యవహార శైలీపై నాగం విమర్శలు గుప్పించారు. తన కుమారుడిని కాంగ్రెస్ లోకి పంపించి తను మాత్రం బీఆర్ఎస్ లో కొనసాగడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లోకి వచ్చాక ఓడిపోతే ఉన్న పదవిని కోల్పోతానన్న భయంతోనే దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయట్లేదని ఎద్దేవా చేశారు. ధైర్యం ఉంటే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశాకే కాంగ్రెస్‌లోకి రావాలన్నారు. తను మాత్రం పదవులకు ఏనాడూ లొంగిపోలేదని.. ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడ్డానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొలి నాటి నుంచి అవినీతి, అక్రమాలపై పోరాడుతున్నానని.. అలా నిజాయితీగా ఉంటూ పోరాడటమే తన తప్పా అని ప్రశ్నించారు. ఇక ప్రతి మండలంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తానని వెల్లడించారు. తనకు రాజ్యసభ పదవిని ఆఫర్ చేశారన్న వార్తలను నమ్మొద్దని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, టీపీసీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా నేతలు,యూత్ కాంగ్రెస్ నేతలు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

మిడ్జిల్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్లు చేసి బ్యాంకు అకౌంట్ నెంబర్లు ఏటీఎం కార్డు పిన్ నెంబర్లు అడిగితే సమాచారము ఇవ్వవద్దని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వాడియాల గ్రా మంలో సురక్ష పోలీసు కళా బృందం మహబూబ్ నగర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, హత్యలు, ఆత్మ హత్యలు, అత్యాచారాలు, మూఢ నమ్మకాలు, లైంగిక వేదింపులు, ప్రేమ పేరుతో వంచనలు, ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు కుల వివక్ష తదిత వివిధ సామాజిక రుగ్మతలు, సాంఘీక దురాచారాలపై సామాజిక అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాలలో చిన్నచిన్న గొడవలకు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుని కోట్ల చుట్టూ తిరగ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు, గ్రామస్తులు యాదయ్య, గడ్డల మధ్ను, వెంకటయ్య, శంకర్, సుకుమార్, బొర్రా రాఘవేందర్, అంగన్వాడి టీచర్ మహిమల ఆశా కార్యకర్త నర్మద మహిళా సంఘ సభ్యులు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు చేయుత

నవ తెలంగాణ మహబూబ్ నగర్

అన్ని బాగున్న మనుషులే జీవించడానికి కష్టపడే ఈ రోజుల్లో దివ్యాంగులకు డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్, సిడ్బీ చేయూత ఇచ్చేందుకు ముందుకువచ్చాయి. గురువారం జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లి దగ్గర గల డీఆర్డీఏ భవనంలో రెండవ దశలు 39 మంది దివ్యాంగులకు చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రూ.25 వేల ఆర్థిక సాయం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా రెడ్డీస్ సంస్థ ప్రతినిధి బెల్లంపల్లి బీ శ్రీదేవి, సిద్ధి సంస్థ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ మా సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగులకు చిన్న కుటీర పరిశ్రమలు చేసుకునేందుకు తమ వంతు చేయూత అందిస్తున్నామని తెలిపారు. కిరాణం టైలరింగ్ మిల్క్ సెంటర్ ఫోటో స్టూడియోలు ఇలా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొని జీవించడానికి అందించే సహాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో గుర్తించిన దివ్యాం గులను మొదటి దశలో 29 మందికి రెండో దశలో 39 మందికి ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతున్నట్లు వెల్లడి ంచారు. దివ్యాంగులందరూ ధైర్యంగా జీవించడానికి ఎంతో తోడ్పడు తుందన్నారు.కార్యక్రమంలో ఎస్‌బీఐ నుంచి అనీల్, నర్మదా ,డీ ఆర్ డీ ఏ నుంచి చెన్నయ్య,జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన ఉందేకోటి పద్మమ్మ(52), రాఘవపూర్ గ్రామనికి చెందిన తాళ్లగడ్డ లింగమయ్య గౌడ్(74) అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి వారి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి రూ. 5000/ల చొప్పున ఆర్థికసాయంయువసేన సభ్యుల ద్వారా అందించారు.ఆయా కార్యక్రమాలలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాములు, బాల్ చెన్నయ్య, సత్తయ్య, గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు , రాఘవపూర్ సర్పంచ్ శ్రీనివాసులు, అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ ప్రియాంక చిరంజీవి, అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, వార్డుమెంబర్స్ కేశవులు, లాలు, కర్నాకర్ గౌడ్, మల్లేష్, కృష్ణ, రాజు గౌడ్, డొప్ప శ్రీను, కటిక రవి, శివకుమార్, రమేష్, కుమార్, శేఖర్, పోచయ్య, అంగోత్ పాండు, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికసాయం

రాజాపూర్ : మండలకేంద్రానికి చెందిన మొహమ్మద్ అమీర్ పాషా కుమార్తె ఫరహానా బేగం వివాహానికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి రూ. 10,000/ల ఆర్థిక సాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ అల్తాఫ్ బేగ్, ఏఎంసీ డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, విజయ్ కుమార్, నవీన్ కుమార్, మల్లెపాగ యాదయ్య, లక్ష్మయ్య, మహమ్మద్ ఇమ్రాన్, భీమగల రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి పీఏసీఎస్ చైర్మన్



మహమ్మదాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రెవెన్యూ మంత్రి స్వర్గీయ కమతం రాంరెడ్డి తనయుడు మాజీ రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్, పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఉమ్మడి గండీడ్ మండల ప్రస్తుత పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాద్ లోని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సొంత గూటికి చేరడం ఎంతో ఆనందంగా ఉందని, కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమనీ అన్నారు. పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వేంనరేందర్ పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీతో బీఆర్ఎస్ జండాను ఎగురవేయాలి

- ఈ నెల 18న సీఎం సభను విజయవంతం చేయాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి



మిడ్జిల్ : జడ్చర్ల గడ్డమీద లక్ష మెజార్టీతో బీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోలా లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పాండు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఐదు గ్యారంటీలు అమలు కావని, స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు నిండిన కాంగ్రెస్ పార్టీ 56 సంవత్సరాలు దేశాన్ని రాష్ట్రాలను పరిపాలించిన ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధి చేయలేదని , అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేరే ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ బందు చేయిస్తారని తెలిపారు. ప్రపంచ దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయాల కతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని తీసుకొస్తే దళిత బంధు ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఈసీకి ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అంతకుముందుకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బరిగల సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వాయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, బాల్ రెడ్డి, బాలు, మాజీ జెడ్పీటీసీ భీమయ్య గౌడ్, జగన్ గౌడ్ ఎల్లయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, సర్పంచ్లు నారాయణరెడ్డి, భాస్కర్ నాయక్, మధు కుమార్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాయకులు నవీనాచారి, మంద భీమ్ రాజ్, బంగారు, లక్ష్మణ్ పవర్, విజయ్ నాయక్, శివ ప్రసాద్ బీరయ్య కాడయ్య వెంకటయ్య శ్రీనివాసులు మంగలి నరసింహ చంద్రశేఖర్ రాములు రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రజాకారుల రాజ్యం నడుస్తోంది : కేంద్ర మంత్రి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో రజాకార్ల రాజ్యం నడుస్తుందని భారతీయ జనతా పార్టీ కేంద్ర రసాయన ఔషధ కొత్త పాత పునరుత్పత్తుల శాఖ సహాయ మంత్రి భగవంతు ఖుబ అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి అధ్యక్షతన నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీఆర్.ఎస్. కాంగ్రెస్ రాజనీతి ఒకటేనని కుటుంబ అభివృద్ధి వాటి లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమం ,అభివృద్ధి ఏమాత్రం వారికి పట్టదని విమర్శించారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో తెలంగాణ ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బీ.ఆర్.ఎస్ మరోసారి ఉచితాల పేరుతో ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబాలను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న యువతను ఉద్యమకారులను బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందన్నారు. అధికారమే లక్ష్యంగా ఐదు గ్యారంటీ ఉచిత పథకాల పేరు చెప్పుకొని కాంగ్రెస్ కర్నాటకలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజల కోసం పనిచేసే నరేంద్ర మోడీ నాయకత్వంలోని అవినీ తిరహిత పాలన తెలంగాణ సమాజం కోరుకుంటుందని వారన్నారు . అలాంటి నాయకత్వం ఉన్న భారతీ య జనతా పార్టీ సర్కారు రావాల్సిన అవసరం తెలంగాణలో ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. పద్మజా రెడ్డి .ఎగ్గని నర్సింలు .పార్లమెంట్ కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి .జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి జిల్లా ఉపాధ్యక్షులు క్రిస్టియ నాయక్, కృష్ణ వర్ధన్ రెడ్డి. జిల్లా కోశాధికారి ఎస్ పాండురంగారెడ్డి, పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ వి ఎల్ ఎస్ రాజు రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య .నాయకులు బురుజు రాజేందర్ రెడ్డి. సురేందర్ రెడ్డి .ఎడ్ల కృష్ణయ్య. బుచ్చిరెడ్డి. జామ్ శ్రీనివాసులు, కందూరు రమేష్. నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేష్ యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుర్వ నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రం 14వ వార్డు వీరన్న పేట్ వీరభద్ర కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ తెలం గాణలో అరాచక పాలన కొనసాగిందన్నారు. ఏ ఆశయాల కోసం ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నామో, అవి నెరవేరలేదన్నారు. ఈ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ద్వారా ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కో రారు. తెలంగాణలో ప్రజలలో మార్పు కోరుకు ంటున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తుందని అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధి కారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి విశేషం స్పందన లభి స్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రా వా లని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్. జిల్లా మీడియా సీజే బెనహర్. పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి. మహబూబ్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జే.చంద్రశేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ. నాయకులు రాములు యాదవ్. అవెజ్, నాగరాజు, కిషన్ నాయక్ గంగిరెడ్డి పాల్గొన్నారు..



రెండు లక్షల నగదు పట్టివేత

పెబ్బేరు : మండల కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో జరగనున్న ఎన్నికల సందర్భంగా కోడు అమల్లో ఉన్నందున వాహనాల తనిఖీ నిర్వహించగా నాగదొడ్డి గ్రామం మల్దకల్ మండలం చెందిన బండారు తిమ్మప్ప అనే వ్యక్తి మరో ఐదుగురితో కలిసి షిఫ్ట్ డిజైర్ కారులో రెండు లక్షల నగదు తీసుకెళ్తుండగా నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరంతా ఇటుక బట్టి తయారీలో పనిచేస్తున్న ట్లు అచ్చంపేట దగ్గర ఇటుక బట్టి కోసం రెండు లక్షలు అడ్వాన్స్ తీసుకొని వెళ్తున్నట్లు చెప్పారని సరైన ధ్రువపత్రాలు రసీదులు లేనందున నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు ఎస్ఐ తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గురువారం నియోజకవర్గ నారాయణ పేట జిల్లా కలెక్టర్ కే.శ్రీహర్ష వివిధ పోలింగ్ బూత్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో 217, 209 ఇతర పోలింగ్ బూత్లను పరిశీలించి వాటిలో విద్యుత్, త్రాగునీరు, పరిశుభ్రత, కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల తహసిల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, బిఎల్వోలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడంపై అవగాహన



పెబ్బేరు : మండల పరిధిలోని వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో అయ్యవారిపల్లి, గుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు బాల్యవివాహాలను అరికట్టడంపై సంపూర్ణ అవగాహన కల్పించినట్లు వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. పాఠశాల విద్యార్థునులకు బాల్యవివాహాలను ఎలా ఎదుర్కోవాలి, తల్లిదండ్రులకు ఎలా అవగాహన కల్పించాలి అనే విషయాలపై పారా లీగల్ వాలంటీర్ ప్రకాష్, అడ్వకేట్ వర్ధన్, పాఠశాలల ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

పలువురి బైండోవర్

ఆత్మకూర్ : మండల పరిధిలో ముగిరెడ్డిని బైండోవర్ చేసినట్లు మండల తహసిల్దార్ రాజు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. మండల పరిధిలో ఇదివరకు ముగ్గురిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. బైండోవర్ అనగా గత ఎన్నికల సందర్భంగా కొట్లాటలు, గొడవలు చేసిన వారిని గుర్తించడం, వారు ఇకమీద ట నేరాలకు గాని గొడవలు గాని పాల్పడకుండా ప్రభుత్వానికి హామీ ఇచ్చే అంశం. కావున ప్రభుత్వం ఎన్నికల కోడ్ పడిన సందర్భంలో బైండోవర్ చేయడం సహజం.

అక్రమ మద్యం వ్యాపారిపై కేసు నమోదు

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలోని చెలిమిళ్ళ సరోజినీ దేవి ఆస్పత్రి సమీపంలో డబ్బాలో అక్రమంగా మద్యం అమ్ముతుండగా బుడగ జంగాల మహేష్పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమంగా 55వేల విలువగల మద్యం అమ్ముతుండగా స్వాధీనం చేసుకుని మహేష్పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలపై కనువిప్పు కలగని అధికారులు

- రోజుల తరబడి స్వీపర్లు గా విద్యార్థులు..

మదనాపురం : పాఠశాలలో స్వీపర్లు లేకపోవడంతో రోజు విద్యార్థులే అన్ని తామై తరగతి గదులతో పాటు గ్రౌండ్లోని చెత్తాచెదారాన్ని శుభ్రపరుస్తున్నారు. మదనాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఈ దుస్థితి పట్ల అధికారులు ఏనాడు పర్యవేక్షణ చేయలేదని అక్కడి విద్యార్థులు వెల్లడిస్తున్నారు. సందర్శించి వెళ్తుంటారు. కానీ ఆవరణలో ఉన్న అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని చవిచూసిన దినమే లేదంటున్నారు. తరగతి గదులతో పాటు గ్రౌండ్లోని చెత్తను ఏరెస్తు అంటి పెడుతున్నట్లు వెల్లడిస్తున్నారు. అదేవిదంగా అక్కడున్న టాయిలెట్స్లను శుభ్రపరచడానికి కూడా పట్టించుకునే నాథుడే లేడని అంటున్నారు. అదికారులు పాఠశాలను పర్యవేక్షణ చేసి స్వీపర్ను ఏర్పాటు చేయాలని సిబ్బందితో పాటు విద్యార్థులు కోరుతున్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే..
గ్యారెంటీ పథకాలు అమలు



మదనాపురం : సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ అమలు చేస్తోందని మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో ప్రజలకు కాంగ్రెస్ పథకాలపై గురువారం అవగాహణ కల్పిస్తూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సవాయిగూడెంకి నూతన బస్సు ప్రారంభం



వనపర్తి : వనపర్తి జిల్లా సవాయిగుడెం గ్రామనికి నుతన బస్సు డిపో మేనేజర్ వేణుగోపాల్, అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆదేశానుసారం గురువారం విలెజ్ బస్సు అపీసర్స్ విశ్వనాథం, నాగేశ్వర్ గ్రామ పెద్దలు యువతి యువకులు, విద్యార్థులతో కలసి నుతన బస్సును ప్రారంబించారు. ఈ సందర్భంగా విబిఓ నాగేశ్వర్, విశ్వానాథ్ మాట్లాడుతూ మన ఊరికి బస్సు రెగ్యులర్గా నడవలంటె అందరు బసెక్కి ఆర్టీసీని అదరించాలన్నారు. అదేవిదంగా ఆర్టీసీ ఎం.సజ్జనర్ ఎప్పుడు ఎదో ఒక బోనాంజ ప్రకటిస్తునె ఉంటారన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి విరివిగా ప్రచారం చెయ్యాలని మన ఆర్ఎం శ్రీదేవి నిత్యం విబిఓల ద్వారా ప్రజలకు చేరవేస్తూనే ఉంటారన్నారు. ప్రస్తుతం దసరా సందర్భంగా ఈనెల 18 నుంచి 23 వరకు, 28 నుండి 30 వరకు ఆర్టీసీ బస్సులో ప్రయణించి టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ రాసి బస్టాండ్లో గల బంపర్ డ్రా బాక్స్లో వెస్తె, ప్రతి రిజియన్ నుంచి 10మందిని డ్రా తిస్తారు. అందులో డ్రాలో వచ్చిన ఒక్కొక్కరికి రూ.9,900 బహుమతు లను అందజేస్తారని, టీ9 30, టీ6 60 బస్సులో కండక్టర్తో అందుబాటులో ఉంటాయి. విద్యార్థులుకు ఉచిత బస్సుపాస్లు, మంత్లి పాస్లు, తిరుపతి ప్రయణానికి టికెట్బుక్ చెసంకోంటె దర్శనం టికెట్ అందుబాటులో ఉంటుందని, పెళ్లిల బస్సులు బుక్ చెసుకొచ్చని ప్రజలకు వివరించారు.

జన్మదిన వేడుకల్లో.. చించోడ్ అభిమాన్యు రెడ్డి

రాజాపూర్ : బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ తన స్వగ్రామం తిర్మలాపూర్లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ సంబురాలు

రాజాపూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ పండుగను మొదటిరోజున అడవి నుంచి సేకరించిన రకరకాల పూలను బతుకమ్మ తల్లికి సమర్పించి ఆటపాటలతో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

జేసీకి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగుల వినతి

వనపర్తి : కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసనలు, డిమాండ్ల పరిష్కారం కోసం గురువారం జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతి రావుకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఐఆర్ వర్తింపజేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఫిట్మెంటులో నిర్ణయించే బేసిక్ పే, డీఎఈ సిబ్బందికి చెల్లించాలని కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, ప్రతినెలా 5వ తేదీ లోగా జీతాలు చెల్లించాలని ప్రభుత్వ డిపార్ట్మెంట్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, 10లక్షల ప్రమాద బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, మహిళలకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియమకాల్లో ఔట్సోర్సింగ్, ఎస్ఎంఆర్, కాంటినెంట్ వర్కర్లకు ప్రాముఖ్యత ఇవ్వాలని, వారి సర్వీస్ ఆధారంగా దశలవారిగా పర్మినెంట్ చేయాలని అప్పటిలోగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆరు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా నాయకులు చంద్రయ్య, నరేష్, శ్రీనివాసులు, చందు, ఆంజనేయులు, శ్రీనివాసులు అందజేశారు.

బ్యాంకర్లతో కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-వనపర్తి

దేశంలోని ఐదు రాష్ట్రాలలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున తెలంగాణలో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ అమల్లో ఉన్నందున వనపర్తి నియోజకవర్గంలో కూడా ఇది వర్తిస్తుందని, జిల్లాలోని అన్ని బ్యాంకులలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలయేల బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో సమావేశమయ్యారు. జిల్లాలోని అన్ని బ్యాంకులలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్కీములకు సంబంధించిన పోస్టర్లను రైటింగ్ను తొలగించాలని, రాజకీయ నాయకుల చిత్ర పటాలు బ్యాంకులలో లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకులు, అభ్యర్థుల బ్యాంక్ ఖాతాల ఓపెనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఖాతా తెరిచే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా బ్యాంక్ ఖాతాలలో జరిగే లాభాదేవి లను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని 10 లక్షలకు మించిన లావాదేవీలు ఉంటే సంబంధిత ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్కు సమాచారం అందించాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని అన్ని సంబంధిత బ్యాంకుల నగదును చేరవేసే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి వాహనానికి సంబంధించిన పూర్తి ధ్రువీకరణతో మాత్రమే వాహనాల కదలిక ఉండాలని, నగదు తరలించే వాహనాలలో అనధికారిక వ్యక్తులు ఎవరు కూడా ఉండకూడదని అధికారిక వ్యక్తులు సంబంధిత పత్రాలతో ఐడి కార్డులు ధరించి ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి బృందాలు తిరుగుతుంటారని ఎవరి వద్దనైనా అనుమానాస్పదంగా 50వేలకు మించి ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు ఉంటే డబ్బును వారు సీజ్ చేస్తారన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ఎవరి అకౌంటు ద్వారానైనా చిన్న చిన్న మొత్తాలతో అధిక సార్లు ట్రాన్జక్షన్లు జరగడం పదేపదే ఒకే మొత్తంలో ట్రాన్స్ఫర్లు జరుగుతున్నట్లయితే వాటిని గుర్తించాలని, ఆన్లైన్ పేమెంట్లు యూపీఐ వంటి వాటిపై దృష్టి సాధించాలన్నారు. జిల్లాలో వ్యాపారవేత్తలు, వైన్ షాపులు వంటి వారు భారీ మొత్తంలో డబ్బులు జమ చేస్తుంటారని ప్రతి రోజు జరిగే లావాదేవీల కన్నా మించి ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే ఆ నగదుకు సంబంధించి సరైన ఆధారాలు అడగాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో అనుమానాస్పద అకౌంట్లో లావాదేవీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ప్రతి బ్యాంకు సాయంత్రం కల్లా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రోజువారి లావాదేవీల



సమాచారాన్ని అందించాలని బ్యాంకర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ అమూల్ పవర్, అసిస్టెంట్ లీడ్ బ్యాంక్ సాయికుమార్, జిల్లాలోనీ అన్ని బ్యాంకుల మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పల్లెనిద్ర

- సూగూరులో సింగిరెడ్డి వాసంతి పల్లెనిద్ర

నవ తెలంగాణ-పెబ్బేరు

ప్రజల కోసమే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టామని వందకు పైగా గ్రామాల్లో పల్లెనిద్ర చేసిన ఏకైక నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి గురువారం మండలంలోని సూగూర్ గ్రామంలో ఆమె పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మెజారిటీ సమస్యల పరిష్కారం పల్లెనిద్ర ద్వారానే పరిష్కారమయ్యాయి అన్నారు. రాష్ట్రంలోనే ఇది వినూత్న కార్యక్రమం అన్నారు. తొమ్మిదేళ్లలో వనపర్తి జిల్లా అయింది అని, మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయ, మత్స్య కళాశాలలు వచ్చాయి అని, లక్ష ఎకరాలకు సాగునీళ్లు, గ్రామీణ రహదారులు, పట్టణ రహదారులు నిర్మాణమయ్యాయి అని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో చేసి చూపించారు అన్నారు. కేసీఆర్ సహకారంతో వనపర్తిని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపాం ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి ని మరోసారి ఆశీర్వదించాలి అని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూదం వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణం లోని శివాజీనగర్ నందు గల ప్రగతి హైస్కూల్ నందు గురువారం పాఠశాల విద్యార్థులు బతకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థులు బతుక మ్మలను పూలతో అలంకరించి బొడ్డెమ్మలు, పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఫయాజుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు రవి, అశోక్, శివసాయి, తిరుపతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



వీపనగండ్ల : మండల కేంద్రంలోని దాపో డీల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల తో పాటు ఆ గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆ పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో ర్యాలీగా వెళ్లి ఊర చెరువు దగ్గర బతుకమ్మలు నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు, డాపో డీల్స్, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, కళ్యాణి, రాజేశ్వరి, పార్వతి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం..

రేవల్లి : వనపర్తి జిల్లా రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన బంకల మహేశ్వరి గురువారం మృతి చెందారు. ఇటి విషయాన్ని గ్రామ సర్పంచ్ రమేష్ వనపర్తి నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డికు చెప్పగా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10వేల దహన సంస్కరణలకు ఆర్థిక సహాయం పంపించారని ఎంపీటీసీ రాజురెడ్డి, గ్రామ అధ్యక్షుడు అద్దం కురుమయ్య, మహాముద్దు, సత్తార్, పెద్ద రాముడు, వెంకటరమణ, కరుణాకర్, ఇసుక రాముడు, రాజు, ఈశ్వరయ్య, గిరి, రాములు, ఆటో కుర్మయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.

వేరుశెనగ సాగులో రైతులు అప్రమత్తంగా ఉండాలి



ఊరుకొండ : యాసంగిలో రైతు లందరూ వేరుశనగ పంట వేయడా నికి ఎక్కువగా మొగ్గు చూపుతారని, వేరుశనగ పంటలో పొగాకు లద్దె పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుం దని వేరుశనగ పంటకు ఎలాంటి చీడపీడలు రాకుండా రైతన్నలు అప్రమత్తంగా ఉండాలని కేవికే పాలెం విద్యార్థినిలు ఆశ్వియా సభ అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామంలో వేరుశనగ పంటలో అరుదుగా సంక్రమించే పొగాకు లద్దే పురుగు నివారణపై గ్రామ రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. పొగాకు లద్దె పురుగు నివారణకు ఎక్కువ రసాయన ఎరువులు కాకుండా, విషపు ఎర తయారు చేసుకోవడం చాలా లాభదాయకమని సూచించారు. విషపు ఎరా తక్కువ ఖర్చుతో సులభంగా తయారు చేసుకునే పద్ధతి పై రైతన్నలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కేవికే పాలెం విద్యార్థినిలు ఆశ్వియా సభ, అశ్విని శెట్టి, చందన, అమూల్యా గౌడ్, హరీష, రైతులు మాజీ సర్పంచ్ ఎమ్.జంగయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

'6 గ్యారంటీ పథకాలతో అద్భుత అభివృద్ధి'

కల్వకుర్తి : తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు అద్భుతంగా అభివృద్ధి చెందుతారని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల మాదిరిగా పనిచేసే కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ సమావేశంలో తోటపల్లి సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ గోడపత్రిక విడుదల



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి.కుదుబ్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30న హైదరాబాద్లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర ద్వితీయ సభ్యుల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిశీలత, నైతికతపై నడిపించడంలో ఏఐవైఎఫ్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. 1959 మే 3న ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని విమర్శించారు. నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేశారని విమర్శించారు. యువత సమాజంలోని దురాచారాలు సమస్యలపై పోరాడకుండా బీజేపీ మతతత్వం వైపు రెచ్చగొట్టి వ్యసనాలయు బానిసలను చేస్తున్నదని ఆరోపించారు. ఆ ఉచ్చులో పడవద్దని యువతను హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని మోసం చేసిందన్నారు. అలాగే గ్రూప్ పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యువకుల సమస్యలపై ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. ఈ నెల 29, 30 తేదీలలో జరగనున్న ఏఐఎఫ్ఐ రెండవ మహాసభలో యువత సమస్యలపై చర్చలకు తీర్మానాలు ఉంటాయని, కావున యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేష్, అశోక్, నాగరాజు, శీను పాల్గొన్నారు.

కాంగ్రెస్తోనే ప్రజా సంక్షేమం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్తోనే సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశమై మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనపై ఎక్కడా చూసిన ప్రజలు నిప్పులు కక్కుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే కల్వకుంట్ల కుటుంబం అధికారాన్ని చేపట్టి పాలనను భ్రష్టు పట్టించిందన్నారు. ఎన్నికలు వస్తె హామీలు ఇవ్వడం, అయిపోయాక నాలుగేండ్ల తరువాత అరకొరగా బీఆర్ఎస్ నాయకులకే పథకాలు ఇవ్వడం వారి నైజమని ఎద్దేవా చేశారు. దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వ పథకాలు కాకుండా, స్వంతంగా నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఎన్నికలు వస్తె ప్రజలతో కలిసి మెలిసి ఉన్నట్లు, అయిపోయాక ఇంకో తత్వాన్ని ప్రదర్శించే నాయకుడు ఆల అన్నారు. అలాంటి బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. తప్పకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజా సంక్షేమానికి అమలు చేస్తామని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, అంజద్ అలీ, రామచంద్రయ్య, వేమన్న, సత్యశీల రెడ్డి, ఆవుల రాఘవేంద్ర, తోకల రవి, ఖదీర్, తిరుపతి నాయక్, రాము పాల్గొన్నారు.



వైద్యులు ప్రాణదాతలు

- ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని

వనపర్తి : వైద్య విద్యా ఒక వృత్తి విద్యా మాత్రమే కాదని ప్రాణ ప్రధాతలుగా సేవలందించే పవిత్రమైన వృత్తిగా భావించాలని ప్రభుత్వ వైద్య కాలశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కాలశాల 2023-24 విద్యా సంవత్సర వైద్య విద్యార్థులకు వైద్య విద్యాపై వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులతో వైట్ కోట్ సర్మనీ, కేడావరీ ఓత్, చేరక్ శాప థం చేయించారు. వైద్య విద్యార్థులు బాబు ఐదు సంవత్సరాలలో కళాశాల విద్యార్థుల ప్రవర్తన, నియమ, పాటించాల్సిన నిబంధనలను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందని వివరించారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థులకు కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







వేరుశనగ విత్తనాల పంపిణీ

బిజినేపల్లి : మండలంలోని రైతులకి జాతీయ ఆహార భద్రతా పథకం కింద వచ్చిన కదిరి లేపాక్షి 1812 రకం వేరుశనగ విత్తనాలని 100శాతం రాయితీతో పంపిణీ చేశారు. మండలానికి 342 సంచులు వచ్చాయి. వీటిని మండలంలోని ఉన్న తొమ్మిది క్లస్టర్లకి సమానంగా ప్రతి క్లస్టర్‌కి 38 సంచులు చొప్పున ఇచ్చారు. వేరుశనగ విత్తనాలు కావాలనుకున్న రైతులు మీ పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం తీసుకొని మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరని మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం



కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి ఆర్టిసి డిపోలో పనిచేస్తున్న కండక్టర్ కరుణాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం పట్టణంలోని డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ కుటుంబానికి కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ అందరితో కలిసిమెలిసి ఉండే కరుణాకర్ చిన్న వయసులోనే అనారోగ్యంతో అభివృద్ధి చెందడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణాకర్ కుటుంబ సభ్యులకు అందరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు బిక్షపతిగౌడ్, రాజబాబు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం..



వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామనికి చెందిన ఏనుముల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఎల్లమ్మ కుటుంబాన్ని సర్పంచ్ వెంకటమ్మ గురువారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాడు రామ్ నాయక్, ఉప సర్పంచ్ సైదయ్య, వార్డు సభ్యులు శేఖర్, శ్రీశైలం, మార్కండేయ, వెంకటయ్య, సాయికృష్ణ, తానేష్ యాదవ్, కృష్ణ, మహేష్, కొండల్, తిరుపతయ్య ఉన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శంకర్ నాయక్



వెల్దండ : మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని మర్రిగుంత తాండకు చెందిన ఇస్లావత్ శంకర్ నాయక్‌ను నియమితుల్యారు. గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ పార్టీ కార్యాలయంలో శంకర్ నాయక్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా నియామానికి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరువయ్యే దిశగా పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, యువజన మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ముదిగొండ రమేష్, పట్టణ అధ్యక్షులు ఎర్రశ్రీను, నాయకులు గుద్దటి నారాయణ, చందర్ నాయక్, రాంరెడ్డి, భరత్ గౌడ్, మత్రియ, నరేష్, అంజ్యా, సొమ్లా, రూప్ సింగ్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



తిమ్మాజిపేట : మండలంలోని మారేపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ నేరళ్లపల్లి శ్రీనివాస్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమాని సింగిల్ విండో డైరెక్టర్ శ్రీరాములు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పదవ తరగతి లో మంచి మార్కులు సాధించి మన గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చి గొప్పగా ఎదగలని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాగమణి గ్రామస్తులు నాగయ్య మనోహర్ మల్లేష్ కృష్ణయ్య సురేష్ రాజశేఖర్ మొట్ట కుర్మయ్య నందు చందు పర్శరాములు నరేష్ శ్రీరామ్ రామకృష్ణ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

కారోబార్ ఖలీల్ ఖాన్ సేవలు మరువలేనివి



పెద్దకొత్తపల్లి : గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆరోబారుగా దాదాపు 20 సంవత్సరాలు ఎన్నో సేవలు అందించిన ప్రజల మనలను అందుకున్న కారోబార్ జలీల్ ఖాన్ సేవలు మరువరానివని, జలీల్ ఖాన్ మృతి గ్రామపంచాయతీకి తీరని లోటని సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి ఆయనకు ఘన నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జలీల్ ఖాన్ అంత్యక్రియలకు స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగశేషు, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

చైతన్యంతోనే మహిళ సాధికారత సాధ్యం

◆ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు



తెలకపల్లి : మహిళల చైతన్యంతోనే మహిళా సాధికారత కుటుంబ గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధి సాధ్యం అని వ్యవసాయ విశ్వవిద్యాలయ రా వేప్ విద్యార్థులు అమృత ,శివ శ్రావణి, సుమాంజలి ,నాగ హర్ష ,నర్మదలు అన్నారు గురువారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చేరుకున్న వారు స్వయం ఉపాధి మహిళ సంఘ సభ్యులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ అంశాలపై మహిళ సాధికారత, పరిసరాల పరిశుభ్రత, చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలు పంటలపై పురుగుల నివారణకు పిచికారి చేసే విధానం వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి మహిళా సంఘం అధ్యక్షురాలు అరుంధతి, స్వయం ఉపాధి మహిళా సంఘం సభ్యులు వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అందుబాటులో ఉన్నందున సర్వసభ సమావేశంలో ఎలాంటి తీర్మానాలు ప్రవేశ పెట్టకుండా ప్రజలకు అత్యవసర శాఖలపైన సభ్యుల సూచనలపై చర్చించి, ప్రభుత్వానికి నివేదికలను పంపనున్నట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి తెలిపారు. ప్రజలకు అత్యవసర సేవలకు వినియోగానికి అవసరమైన శాఖల సమీక్షను నిర్వహించేందుకు సభ్యులు చర్చించారు. జిల్లా వైద్య ఆరోగ్య, జిల్లా వెనుకబడినత తరగతుల సంక్షేమ శాఖ, జిల్లా పౌర సరఫరాల, పరిశ్రమలు, మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి, చెన్నకేశవ ఉమామహేశ్వర, మహిళా శిశు సంక్షేమ శాఖల సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖలకు సంబంధించిన అంశాలను ప్రజల అత్యవసర పనులను సభ్యులతో చర్చించి, ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా పరిషత్ సీఈవో ఉష మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభ్యులు ఎవరు కూడా పార్టీల ప్రభుత్వం పేరు, వారీగా దూషణలు, చేసుకోకూడదని సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో ఉష, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసిలు శ్రీశైలం, దయాకర్ రెడ్డి, రాంబాబు, అనురాధ, లక్ష్మమ్మ, కేవీయన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మంత్రియా నాయక్, నేజమ్మ, గౌరమ్మ భాగ్యమ్మ, రోహిణి, సుమిత్ర, రమాదేవి, ఎంపీపీలు కొమ్ము మధు, శ్రీనివాసులు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు విగ్రహాలు ఏర్పాటు

తెలకపల్లి : తమ కోసం అహర్నిశలు కష్టించి తమను ఉన్నత స్థాయికి తీసుకొచ్చి మరణించిన తల్లిదండ్రుల జ్ఞాపకాలు సైతం ఎల్లప్పుడు తమ మదిలో ఉండాలనే ఆకాంక్షతో మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన మోల చిన్నయ్య నారమ్మ ల విగ్రహాలను కుటుంబ సభ్యులు కుమారులు (మరణించిన తల్లిదండ్రుల) విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రాంగణం నిర్మించి గ్రామంలో ఆదర్శంగా నిలిచారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి మోల చిన్నయ్య నారమ్మ దంపతుల విగ్రహాలను గురువారం ప్రారంభించి కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక పూజలు చేసి గ్రామంలో ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలకు దసరా సెలవులు

◆ ఓ రోజు ముందుగానే ఇంటికి చేరుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-కల్వకుర్తి

బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 13 నుంచి 26 వరకు సెలవులు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఒకరోజు ముందుగానే తమ తమ గ్రామాలకు బయలుదేరి వెళ్లారు. నిన్న మొన్నటి వరకు తరగతి గదులలో పుస్తకాలతో కుస్తీ పడ్డ విద్యార్థులు దాదాపు 13 రోజులపాటు స్వేచ్ఛ జీవులుగా విహరించనున్నారు. 12వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబురాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు రంగు రంగుల బతుకమ్మ పూలను పేర్చి ఆట పాటలతో ఎంతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థులు తమ స్వగ్రామాలకు గురువారం మధ్యాహ్నమే బయలుదేరి వెళ్లారు. దీంతో విద్యార్థులతో ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు బుధవారం నాటికి మొదటి విడత పరీక్షలు ముగిశాయి. జూనియర్ కళాశాలలకు ఈనెల 19 నుంచి దసరా సెలవులు ఇవ్వనున్నారు.



-గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు వ్యవసాయంలో నిమగ్నం అవుతారు..

సంక్షేమ వసతి గృహాలలో నివసించి దసరా సెలవులకు గ్రామాలకు వచ్చే విద్యార్థులు వ్యవసాయ పనులలో తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గంలో పత్తి పంట అధికంగా సాగు చేస్తారు. పత్తి తీయడానికి కూలీల కొరత ఉండడంతో విద్యార్థులు పత్తి తీయడానికి కూలీకి సైతం వెళతారు. విద్యార్థులు దసరా సెలవులలో ఎంతో జాలీగా గడుపుతారు.



ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-కల్వకుర్తి

మండల పరిధిలోని పంజుగుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రకరకాల పూలను బొడ్డెమ్మగా పేర్చి దాని చుట్టూ ఆట పాటలతో బతుకమ్మ వేశారు. రేపటి నుంచి ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ఉండడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాలను తిలకించేందుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తెలకపల్లి : మండల కేంద్రంలోని కేకే.రెడ్డి పాఠశాలలో గురువారం విద్యార్థులు నిర్వహించిన తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలు అందరినీ అలరించాయి. ఉదయం నుంచి విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మను తయారుచేసి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాలు నిర్వహించిన విద్యార్థినిలను పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి సలహాదారులు కే.రఘురాంరెడ్డిలు అభినందించారు. అనంతరం బతుకమ్మను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ డి.ప్రభాకర్, బాలు, ఉపాధ్యాయులు అనిత, పద్మ, లలిత, పాషా, అనిల్, పర్వీన్, వాసు, కిషోర్, కార్తీక్, విష్ణు విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : శుక్రవారం నుంచి దసరా సెలవులు కావడంతో ముందుగానే స్థానిక లిటిల్ బర్డ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాలను గురువారం ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు కలిసి ఘనంగా బతకమ్మ సంబరాలను నిర్వహించారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు అందమైన రంగు రంగుల పూలని తెచ్చి బతుకమ్మలను తయారుచేసి కోలాటాల ఆటతో బతకమ్మ పాటలతో సందడి చేసారు. చిన్నారుల కోలాటం, బతుకమ్మ పాటలు చూపరులను ఆకర్షించాయి. కార్యక్రమంలో లిటిల్ బర్డ్స్ స్కూల్ కరెస్పాండెట్ రఘుపతి రెడ్డి, డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ రితురాజ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు తమ ఇండ్ల వద్ద రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించుకొని స్థానిక పాఠశాలకు తీసుకొచ్చారు. పాఠశాల ఆవరణలో అలంకరించిన బతుకమ్మలను ఉంచి విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మలు వేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ శెట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల అధ్యాపకులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డకు ఒక అవకాశం ఇవ్వండి : పగడాల శ్రీనివాసులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు బీసీ బిడ్డ నాయనా నాకు ఒక అవకాశం ఇవ్వండి కొల్లాపూర్ రూపు రేఖలు మార్చుతానని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పగడాల శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చంద్రబండ తండా యాపట్ల కొత్తయా పట్ల గ్రామాలలో పగడాల శ్రీనివాసులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు తెలియజేశారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ఏర్పడిన తర్వాత యువతకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని గత రెండు పర్యాయాలు కూడా ఎన్నికల ముందు నోటిఫికేషన్లు వేయడం, విద్యార్థుల దగ్గర అప్లికేషన్ల ద్వారా లక్ష రూపాయలను దోచుకున్నారన్నారు. అంతేకాక కోర్టులో కేసులు వేయించి ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేశారన్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే గతంలో ఎస్సీ, ఎస్టి, బీసీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్‌లు ఉండేవని వాటి ద్వారా ఉపాధి కోసం లోన్లు ఇచ్చేవారన్నారు. వాటికి బదులుగా సంక్షేమ పథకాలు అనే పేరుతో తక్కువ డబ్బులు ఇచ్చి మోసం చేస్తున్నాడన్నారు. ఇది కూడా తమ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నాడని వీటిని గమనించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలా వచ్చే ఎన్నికల్లో తీర్పునివ్వాలని ఆయన ప్రజలను కోరారు. కొల్లాపూర్ కోటపై తెలుగుదేశం జెండా ఎగర వేయడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని ఆయన కార్యకర్తలను, ప్రజలను కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మైబూస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోపాల నాయుడు, పి.కృష్ణ, అజయ్, జగదీష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, యువ నాయకులు పగడాల సాయి ధీరత్, చంద్రశేఖర్ గౌడ్, బాలకృష్ణ, మన్యం గౌడ్, స్వాములు పాల్గొన్నారు.



స్టేట్ 4వ ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం



బిజినేపల్లి : మే నెలలో టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఉద్యోగ నియామక పరీక్షలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు సాధించిన ఎం.జీవన్‌కుమార్‌ని రైతు సమితి మండల అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి ఆయన స్వగృహంలో గురువారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ 4వ ర్యాంకు సాధించిన జీవన్ కుమారును ఆయన తల్లిదండ్రులు ఆంజనేయులు, లావణ్యలకు అభినందనలు తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో ఇంజనీరింగ్ విద్యనభ్యసించి రాష్ట్రానికి, జిల్లాకు, మండలానికి మంచిపేరు తేవడమే కాకుండా పలువురు ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఆదర్శంగా నిలిచాడన్నారు. ఉన్నత చదువులు అభ్యసించి తాను కలలు కన్నా ఇంజనీర్ కావాలన్న కోరికను పట్టుదలతో కష్టపడి చదివి సాధించాడన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత విద్యాభ్యాసం చేయిస్తే ఉన్నతస్థాయికి ఎదుగుతారనేదానికి జీవన్‌కుమారే నిదర్శనమన్నారు. జీవన్‌కుమార్ తల్లిదండ్రులు టైలర్‌గా పనిచేస్తూ పిల్లలను ఉన్నత విద్య చదివించిన తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించడం గొప్పగా ఉందన్నారు. ఆంజనేయులు లావణ్యలను ఆదర్శంగా తీసుకుని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. జీవన్ కుమారును అభినందించిన వారిలో నారాయణగౌడ్, ఆంజనేయులు, సురేష్, రమేషు, జాఫర్, అజయ్, ఆనంద్ రెడ్డి, కావలి అంజి, తదితరులు ఉన్నారు.

న్యాయవాది కుటుంబానికి ఆర్థిక సహాయం



కందనూలు : నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టులో పనిచేస్తున్న బోనాసి రామకృష్ణ అనే న్యాయవాదికి జిల్లా కోర్టులోని సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. న్యాయవాది రామకృష్ణకు గత వారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అతనిని హైదరాబాదులోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి వైద్య సహాయం అందించారు. అనంతరం వారం రోజుల తర్వాత ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి తన స్వగ్రామం పాలెం లోని ఇంటిలో వుంటున్నారు. న్యాయవాదికి ఎడమ కాలు పూర్తిగా పని చేయకపోవడంతో అతను బెడ్ రెస్ట్ లోనే ఉన్నాడు. కాబట్టి న్యాయవాదులు చందాలు వేసుకొని లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని ఆయన ఇంటికి వెళ్లి అందజేశారు. తోటి న్యాయవాదికి ఆరోగ్య సమస్యలు రావడం బాధాకరమని, న్యాయవాది ఆర్థిక పరిస్థితిని ఆరోగ్య పరిస్థితిని రాష్ట్ర బార్ కౌన్సిల్ కు సమాచారం అందించి మరింత ఆర్థిక సాయం అందజేసేందుకు ప్రయత్నం చేస్తామని సీనియర్ న్యాయవాదులు ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బి. రాజశేఖర్ వి. రాధాకృష్ణ, ఎం శ్రీనివాసులు గుప్తా, బార్ సెక్రెటరీ ఏ . పర్వత్ రెడ్డి, కె .కాంతారావు, ఎం. శేఖరయ్య బోనాసి రామచందర్, జూనియర్ న్యాయవాదులు పౌర్ణమి కృష్ణ, బంగారయ్య గౌడ్, కంచె శంకర్, వెంకటస్వామి, రాజేష్ బాబు నాయక్, రమేష్, రాజు నాయక్, పవన్, జగదీశ్వర్, రజనీ కుమార్, ఏ. కుమార్, వి. రాంబాబు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత



ఉప్పునుంతల : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గత ఏడు సంవత్సరాల నుండి ఈ-సెక్షన్‌లో టైపిస్టుగా విధులు నిర్వహించిన ఎం.సుజాత పదోన్నతిపై మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా ఉప్పునుంతల మండల తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతనంగా వచ్చిన మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్‌కి కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
శుక్రవారం 13 అక్టోబర్ 2023

ఉన్నతి పథకం ద్వారా ..ఉపాధి

• డీఆర్డీఓ పీ. ఉమాదేవి



ఉండవల్లి : ఉన్నతి పథకం ద్వారా కూలీలకు ఉపాధి అవకాశాలు శిక్షణ అనంతరం లభిస్తాయని జోగులాంబ గద్వాల జిల్లా డీఆర్డీఓ పీ ఉమాదేవి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో అల్లంపూర్, ఉండవల్లి మండలాల్లోని కూలీలు 100 రోజులు పని దినాలు పూర్తయిన వారికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలం నుంచి 50 మంది చొప్పున ఎంపిక చేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. 15 రోజులు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం మదనపురం వనపర్తి జిల్లాలోని వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వర్మ కంపోస్టు పంటల సాగు అంశాలపై అవగాహన కల్పించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ శిక్షణ ఉంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత ధ్రువ పత్రంతో పాటు స్వయం ఉపాధి పొందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో రోజువారి వేతనం ప్రకా రం ఉపాధి నిబంధనల మేరకు 272 రూపాలు చెల్లించడం జరుగు తుందని, నిరుద్యోగ యువకులు కూలీలు నుంచి మార్పు పొందేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. చిన్న ,చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు శిక్షణలో మెలకువలు తెలుసుకొని వ్యవసా యంలో తదితర పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో రైతులు వర్మీ కంపోస్టు ద్వారా ఆకుకూరలు ,,కూరగాయలు పండిస్తున్నారని తోటలు కూడా వర్మీ కంపోస్టు ద్వారా సాగు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వివరించారు. నాణ్యత ప్రమాణాలతో దిగుబడి ఉంటుందని, ఆశించనంత సాగు కొనసాగుతుందని తెలిపారు గ్రామాల్లోని చెత్తను సేకరించి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని , ఈ శిక్షణను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం కూడా సహకారం అందిస్తున్నట్లు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు మధుసూదన్ రావు, శిక్షణ నోడల అధికారి శ్రీనివాసులు , మండలాల్లోని ఏపీఓలు రాజు, విజయ శంకర్ నాయక్, ఆయా మండలాల్లోని టెక్నికల్ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

వృథాగా.. మిషన్ భగీరథ నీరు



నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని బహార్ పేట వీధి వార్డు నెంబర్ 13 ,24 లో మిషన్ భగీరథ పైప్ పగలడంతో నీరంతా వృథాగా రోడ్డుపై పారుతోంది. గత నెల రోజుల నుంచి పైపుల ద్వారా నీరు లీకేజీ అవుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఒకపక్క నీరు వృథాగా పారుతుంటే పైపులైన్ కనెక్షన్ తీసుకున్నవారు మున్సిపల్ సిబ్బంది పైపులకు ఫెవికాల్తో మూతలను భిగించి నీరు రాకుండా ప్యాక్ చేసి వెళ్లారు. ఇదేమని మున్సిపల్ వర్కర్లను వార్డు ప్రజలు ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వస్తున్న సందర్భంగా ప్యాక్ చేసినట్లు తెలిపారు. డ్రైనేజీలు ఉన్న కొందరు అధికార బలంతో స్వయానా వార్డు కౌన్సిలర్ మురికినీటిని రోడ్లపై వదులు తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలను సరి చేయా లని ప్రజలు కోరుచున్నారు. నీటి లీకేజీపై కమిషనర్ ను సంప్రదించగా లీకేజీలను సరిచేసినట్లు తెలిపారు. 13వ వార్డులో పైపులను సరిచేశారు. ఒక్క వాట్సాప్ మెసేజ్ తో సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనులను ప్రారంభించారు. 24వ వార్డులో పైపు లీకేజీ అలాగే ఉన్నది. అది కూడా తొందరగా సరిచేయాలని వార్డుప్రజలు కోరుతున్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డీ ఓ సీ సమావేశపు హాల్‌లో నోడల్ అధికారులు , ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్, వీడియో వివింగ్ సర్వేలేన్స్, బృందాలతో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 9న విడుదల అయినందున, అప్పటి నుంచి డిసెంబర్ 5 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చినందున గద్వాల, అలంపూర్ నియోజకవర్గంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలేయన్స్ టీం బాధ్యతలను తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తుందని సూచించారు. జిల్లాలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 24/7 పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు. జిల్లాలోని నలు మూలల చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా, ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం వంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. సి. విజిల్ యాప్ - ద్వారా కానీ 1950 టోల్ ఫ్రీ లేదా కంట్రోల్ రూంకు బీ. ఫిర్యాదులు వస్తె 15 నిమిషాల్లోనే సంఘటన స్తలానికి చేరుకునే విధంగా ఉండాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోలేని పక్షం లో కంట్రోల్ రూం కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపు ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం నిర్వహించరాదు, నవంబర్ 28 ఉదయం 5 లోపు ప్రచారం నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతి అభ్యర్థి నామినేషన్ నుంచి ఫలితాలు వచ్చేవరకు ఖర్చు చేసిన వివరాలు 30 రోజులలో జిల్లా ఎన్నికల అధికారికి అందజేయాలని , లేనిపక్షంలో అట్టి అభ్యర్థి అనర్హత అయ్యే అవకాశం ఉందని అన్నారు. అబ్యార్తులు వారు వాడె వెహికల్ కు పర్మిషన్ తీసుకోవలసి ఉంటుందనన్నారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే సి. విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విధంగా ఎన్నికల కమిషర్ యాప్ రూపొందించిందని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో కంప్లైంట్ ను చేదించి సమస్య పరిష్కరించాల్సి ఉంటుందని , లేని పక్షంలో కేంద్ర ఎన్నికల కమిషను ఫిర్యాదు చేరుకుంటుందని తెలిపారు. పౌరులు ఎవరైనా ఎన్నికలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 1950 హెల్ప్ లైన్ 24/7 అందు బాటులో ఉంటుందని అన్నారు. జిల్లాలో స్టాటిస్టిక్ సర్వేలెన్సులు చురుకుగా పని చేయాలని ఎక్కడైనా 50వేల రూపాయల కన్నా అధికంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే ఎలాంటి ఆధారాలు లేకుండా సందేహాస్పదంగా ఉంటే దానిని వెంటనే సీజ్ చేయాలని తెలిపారు. రూ.10 లక్షల వరకు సరైన ఆధారాలు ఉంటే సీజ్ చేయమని, కానీ ఇన్కమ్ టాక్స్ వారికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎక్కువ విలువ గల వస్తువులు ఉన్నా వీడియో, సీసీ టీవీ, వాయిస్ రికార్డింగ్ కవరేజ్ చేస్తూ సీజ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల స్టార్ క్యాంపెనర్ వద్ద పార్టీ కార్యకలాపాల కోసం రసీదుతో కూడిన ఒక లక్షరూపాయల వరకు అనుమతించవచ్చని, లక్ష నుండి పది లక్షల వరకు ఉన్నచో ఇట్టి సమాచారాన్ని ఇన్కమ్ టాక్స్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, లేదా ప్రలోభాలకు గురిచేయడం లాంటి ఏ కార్యక్రమం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండ్లీలు, పండగల పేరుతో భోజనాలు ఏర్పాటు చేయడం, కానుకలు ఇవ్వడం వంటివి చేయరాదన్నారు. ప్రతి అభ్యర్థి బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేసుకుని ఖర్చు వివరాలు పంపించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సీసీ నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారైన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాసులు, అపూర్వ చౌహన్, ఏఎస్పీ ఎన్. రవి, ఆర్ డీ ఓ చంద్రకళ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, పోలీస్ యంత్రాంగం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ట్రాన్స్పోర్ట్, వార్డర్స్ , ఎక్సైజ్ విభాగాలలో ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్, అటెస్టెడ్/ అటెస్టేషన్ డాక్యుమెంట్స్ లను ఈ నెల13న (శుక్రవారం) జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని అదనపు ఎస్పీ ఎన్. రవి తెలిపారు. జిల్లా లో కానిస్టేబుల్స్‌గా సివిల్, ఏఆర్ విభాగాలకు ఎంపికైన ఎస్‌సీటీపీసీ అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఆన్లైన్ అటెస్టెడ్ డాక్యుమెంట్స్‌ను గురువారం పరిశీలించడం జరిగిందనీ, సివిల్ , ఏఆర్ విభాగాలకు కలిపి 117 మందికి గాను 112 మంది అభ్యర్థులు హాజర య్యారని,మిగిలిన విభా గాల అభ్యర్థులు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అంద జేయాలని సూచించారు. కార్యాలయ ఏ. ఓ సతీశ్ కుమార్ పర్యవేక్షణలో సూపరింటెండెంట్ నయీం అధ్వర్యంలో అభ్యర్థుల ధ్రువ పత్రాలు, అటెస్టెడ్ డాక్యుమెంట్స్ లను పరిశీలించి తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

అభ్యర్థులు తీసుకురావాల్సిన సర్టిఫికెట్స్

కానిస్టేబుల్ అర్హత కు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్, 3 సెట్లు జిరాక్స్ కాపీస్, ఆన్లైన్లో సబ్మిట్ చేశాక వచ్చినా అటెస్టెడ్ డాక్యుమెంట్స్ పై పోటో, అభ్యర్థి సంతకం, గెజిటెడ్ అధికారి సంతకం తప్పని సరిగా ఉండాలని, ఈ డాక్యుమెంట్స్ 3 సెట్లు జిరాక్స్ కాపిస్ అందజేయాలని సూచించారు. జిల్లా లో ఆయా విభాగాలలో ఎంపికైన అభ్యర్థులు తప్పని సరిగా ఒరిజినల్ సర్టిఫికెట్స్, అటెస్టెడ్ డాక్యుమెంట్స్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయలని, అందజేయనీ అభ్యర్థులను ఆబ్సెంట్‌గా పరిగణించబడుతుంద తెలిపారు. సివిల్, ఏఆర్ విభాగాలలో గురువారం హాజరు కానీ అభ్యర్థులు శుక్రవారం హాజరై తమ సర్టిఫికెట్స్, ఇతర డాక్యుమెంట్స్‌లను జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

సర్టిఫికెట్ల పరిశీలన



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు ఆధ్వర్యంలో గురువారం కానిస్టేబుల్ రాత పరీక్షలలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించారు. 99 మంది అభ్యర్థులకు 93 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అందరి సర్టిఫికెట్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. అటెస్టేషన్ సర్టిఫికెట్ లను సబ్మిట్ చేయడం జరిగిందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు తెలిపారు. తదుపరి ఎస్పీ ఎంక్వయిరీ, మెడికల్ టెస్టులు త్వరలో చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఆర్ఐ శేఖర్ బాబూ, జూనియర్ అసిస్టెంట్లు, పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ధరూర్ :గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని ఈర్లబండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీల నాయకులు 70 మంది కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఈర్లబండ గ్రామా నికి చెందిన పార్టీలో చేరిన అనంతరం మాట్లాడుతూ రెండు పర్యాయలుగా అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేయక పోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, తమ ప్రాంతానికి అభి వృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, ఆనంద్ గౌడ్, మహానంది, శ్రీనివాసులు, తిమ్మరెడ్డి, పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గట్టు : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై నందికర్ తెలిపారు. గురువారం మండలంలోని అరగిద్ద గ్రామ శివారులో బుధవారం గట్టు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ దివాకర్, నాగరాజు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అరగిద్ద గ్రామ శివారులో పెంచిక లపాడు గ్రామానికి చెందిన మాల పరుషరముడు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా పట్టుకొని విచారించగా సరైన సమాధానం చెప్పక పోవడంతో గట్టు పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం డ్రైవర్, ఓనర్ పరుషరాముడు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ఊట్కూర్ : మండలంలోని పులిమామిడి , ఎడవల్లి గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను ఎంపీడీవో రమేష్ కుమార్ గురువారం పరిశీలించారు. ఆయా గ్రామాలలో పోలింగ్ బూత్‌ల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ర్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎంపీఓ లక్ష్మీ నరసింహ, రాజు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శులు , బీఎల్ ఓలు పాల్గొన్నారు.

80 ఏళ్లు దాటిన ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : జిల్లాలో 80 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఓటర్లు, దివ్యాంగులు, ఎసెన్షియల్ ఓటర్లకు ఫాం -12 సకాలంలో అందజేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం ఐ డీ ఓ సీ కాన్ఫరెన్సు సమావేశం వద్ద అన్ని మండలాల తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 80 సంవత్సరాలు దాటినా వృద్ధులు, దివ్యాంగులు అత్యవసర వైద్యం పొందుతున్న ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. వారి ఇంటికి బీఎల్ఓ వెళ్లి రెండు సార్లు పరిశీలించాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఫార్మ్ - 12 అందజే యలన్నారు. దివ్యాంగుల సదరం సర్టిఫికెట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి ఫార్మ్-12 అందజేయాలని వెల్లండించారు. 12 రోజులలో జాబితా సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ఓటర్లు , వైద్య పరంగా ఆరోగ్య పరిష్టితి బాగా లేనిఓటర్లకు పరిశీలన వీడియో సమక్షంలో జరగాలని అన్నారు. ఫాం -12 ఇచ్చిన తరువాత ఓటర్ నుంచి జిల్లా ఎన్నికల అధికారికి అందజే యాలన్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం అందరు ప్రిపేర్ గా ఉండాలని పేర్కొన్నారు. మరణించిన వారి వివరాలు జాబితాలో సరిచూ సుకోవాలని అన్నారు. 31 అక్టోబర్ వరకు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. పోలింగ్ రోజు విధులలో ఉన్న అధికారులకు వారం రోజుల ముం దుగా పోస్టల్ బ్యాలెట్ కవర్లను అందజే యాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

జోగులాంబగద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం కె.టి దొడ్డి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన బీజేపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయ రామప్ప, గోవిందు, బీ .గోవిందు, వడ్డే గోవిందు, తెలుగు ఆంజనేయులు ఆ పార్టీలను వీడి గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కేటీదొడ్డి మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన యూత్ రాజన్ గౌడ్, మల్లికార్జున్, హుస్సేన్, దేవేందర్, హరీష్, దేవేందర్, రఘులకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చక్రధర్ రావు, శేఖర్ రెడ్డి రాజేష్ తిమ్మారెడ్డి, పవన్ రెడ్డి , భీమ్ రెడ్డి , నరసింహారెడ్డి , నారాయణరెడ్డి , రాజు , వాసు,రంగస్వామి, యూత్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ని బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం పేట మండలానికి చెందిన దాదాపు 200 మంది ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వివిధ పార్టీల నుంచి చేరిన వారికి బీఆర్ఎస్ కండువ కప్పి స్వాగతం పలికారు. బొమ్మన్ పాడు, అప్పిరెడ్డిపల్లి, జలాల పూర్, ఏక్లాస్ పూర్, భైరం కొండ గ్రామాల వారు చేరినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కోయిల కొండ మండలం లోని వింజమూర్ గ్రామనికి చెందిన 60 మంది వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ధన్వాడ మండలంలోని మీది కుంట తండాకు చెందిన 30మంది పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా నరసయ్య



అలంపూర్ : అలంపూర్ మున్సిపల్ కమిషనర్ గా జీ. నర్సయ్య గురు వారం బాధ్యతలు స్వీకరించారు. అలంపూర్ పట్టణ అభివృద్ధి కోసం అంకిత భావంతో పని చేస్తానని, ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. అలం పూర్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన నిత్యానంద్ అయిజ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.

ఇంటింటీ ప్రచారం

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండ్ల సాయి సాకేత్ రెడ్డి మాట్లాడుతూ.సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని, ప్రతి గడపకు సంక్షేమం, అభివృద్ధి , ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరిగిందని, మరింత అభివృద్ధి కోసం మరొక్కసారి నాన్నకి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు. అలాగే మరొక్కసారి సీఎంగా కేసీఆర్‌ని , ఎమ్మెల్యేగా నాన్నగారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ జే.విజయ్, సింగల్ విండో చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, సర్పంచ్ జీవమ్మ, ఎంపీటీసీ బుచ్చమ్మ, ఉపసర్పంచ్ ఇంజమ్మ, గట్టు మండల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, అంగడి బస్వరాజ్ , గద్వాల తిమ్మప్ప, రాము , బజారి, హనుమంత్ రెడ్డి, రామకృష్ణ, రవి, ఆదాము, పిల్లి ముద్దన్న, గజ్జిరాజు, నర్సింహులు, రాజేష్, జాను, గట్టు మండల యూత్ అధ్యక్షులు గాజులసంతోష్ ,కార్యకర్తలు, మహిళలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ



నారాయణపేటటౌన్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో అంతర్ రాష్ట్ర బార్డర్ల వద్ద 7 చెక్ పో స్టులు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ కే. సత్యనారాయణ తెలిపారు. నారాయ ణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జలాల్‌పూర్ చెక్ పోస్ట్, ఎక్లస్‌పూర్ చెక్ పోస్ట్, దామరగిద్ద మండలంలో కానుకుర్తి చెక్ పోస్ట్, కృష్ణ పోలీసు స్టేషన్ పరిధిలో కృష్ణ బ్రిడ్జీ చెక్ పోస్ట్, చేగుంట చెక్ పోస్ట్, మాగనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉజ్జెల్లి చెక్ పోస్ట్, ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్త పూర్ చెక్ పోస్ట్. అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు 2 మొత్తం 9 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాల్ కోట చెక్ పోస్ట్, కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో సంపల్లి చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా మద్యం, డబ్బు, ఇతర విలువైన వస్తువులు రవాణా జరగకుండా చెక్ పోస్ట్ దగ్గర 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ,ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అనుమానిత వ్యక్తుల వద్ద వాహనాలలో డబ్బు, మద్యం, కనపడితే వెంటనే సీజ్ చేయాలన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకెళ్లరాదని, ఒకవేళ ఎవరైనా తీసుకెళ్లిన సరైన రసీదు, తగిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. 50వేల కంటే ఎక్కువ అమౌంట్ ఉంటే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. లోకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్టు షాపుల పై దాడులు చేయాలని సూచించారు. అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించాలని ఓటర్లను ప్రలోభ పెట్టే వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.



పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి..

ఊట్కూర్/మరికల్ : చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని నారాయణపేట డీఎస్పీ కే సత్యనారాయణ అన్నారు. ఊట్కూర్ మండలంలోని సమస్త పూర్ వద్ద చెక్ పోస్టు , మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాల్కోట చెక్ పోస్టను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఎన్నికల సందర్భంగా మద్యం, డబ్బు, ఇతర విలువైన వస్తువులు రవాణా జరగకుండా చెక్ పోస్ట్ దగ్గర 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానిత వ్యక్తుల వద్ద, వాహనాలలో డబ్బు, మద్యం, కనపడితే వెంటనే సీజ్ చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా మద్యం డబ్బు తదితర విలువైన వస్తువులు రవణ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అనుమానిత వ్యక్తుల వద్ద వెంటనే సిద్ధించాలని ఎవరైనా ఒక వ్యక్తి 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకువెళ్లరాదని, ఒకవేళ ఎవరైనా తీసుకువెళ్లిన సరైన రసీదు తగిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లోకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులపై దాడులు చేయాలని ఆదేశించారు. అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు నిర్వహించాలని ఓటర్లను ప్రలోభ పెట్టి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గ్రామ శివారులోని పొలాల్లో నుంచి తంగేడు, గునుగు, చామంతి, కలువ, బంతి, మందారం తదితర పూలు సేకరించి ఉపాధ్యాయ బృందం సూచనలతో పువ్వులతో అందంగా బతుకమ్మలు తయారు చేసి, పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి పండుగ వాతావరణంలో సంబురాలు జరుపుకున్నారు. బాలికలు ఉపాధ్యాయునులు, గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యం లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నవిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ వై. జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, సంధ్య, అక్షిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ :మండలంలోని నిడుగుర్తి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మారెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


నారాయణపేటటౌన్‌లో..


క్రిష్ణాలో..


ఊట్కూర్‌లో..


నర్వలో..

క్రిష్ణా : మండలంలోని పాఠశాలల్లో పూల పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం దసరా నవరాత్రి సందర్భంగా ఖాన్ దొడ్డి, తంగడిగి, కుసుమూర్తి, గుర్జాల ప్రాథమికోన్నత పాఠశాలలో పూల పండుగ బతుకమ్మలను విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పూలను తెచ్చి బతుకమ్మను పేర్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో బతుకమ్మను ఊర చెరువులో వదిలేశారు.కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి తిపయ్య, ప్రధానో పాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు శివరాజ్, గోనిపేటి వెంకటేశ్ పాల్గొన్నారు.

నర్వ: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాలలు ప్రతిభ హై స్కూల్, సూర్య విద్యా మందిర్ తో పాటు కేజీబీవీ పాఠశాలల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింపజేశారు. అనంతరం బతుకమ్మను చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఎం మల్లేష్, పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేష్,ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.